ఆర్‌బిఐ/2006-07/171

డిజిబిఎ. సిడిడి. నెం. హెచ్-7667/15-15-001/2006-07

జనరల్ మేనేజర్,

ప్రభుత్వ గణాంక విభాగము , ప్రధాన కార్యాలయం,

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా / స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండోర్/ స్టేట్ బ్యాంక్ ఆఫ్ పాటియాలా / స్టేట్ బ్యాంక్ ఆఫ్ బికనీర్అండ్ జైపూర్/ స్టేట్ బ్యాంక్ ఆఫ్ సౌరాష్ట్ర /స్టేట్ బ్యాంక్ ఆఫ్ ట్రావెన్‌కోర్ / స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ /స్టేట్ బ్యాంక్ ఆఫ్ మైసూర్/ అలహాబాద్ బ్యాంక్ / బ్యాంక్ ఆఫ్ బరోడా / బ్యాంక్ ఆఫ్ ఇండియా/ బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర / కెనరాబ్యాంక్ / సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా/ కార్పొరేషన్ బ్యాంక్ / దేనాబ్యాంక్ /ఇండియన్ బ్యాంకు/ ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్/ పంజాబ్ నేషనల్ బ్యాంక్/ సిండికేట్ బ్యాంక్ / యుకో బ్యాంక్ / యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా / యునైటెడ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా / ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ / విజయా బ్యాంక్

ఆర్యా,

**సీనియర్ సిటిజన్స్ సేవింగ్స్ పథకం, 2004 ప్రకారం డిపాజిట్లపై**

**వడ్డీ చెల్లింపు మీద మూలంలోనే పన్ను కోత (టిడిఎస్)**

**ఫారం నెం. 15 హెచ్ మరియు 15 జి ల యొక్క స్వీకృతికి బ్యాంకు అనంగీకారం**

మాచే జారీచేయబడిన ప్రకటన పత్రం ఆర్‌బిఐ/2005-06/431 నిర్దేశం నెం. డిజిబిఎ.సిడిడి.నెం. హెచ్-20692 /15.15.001/2005-06 తేది. జూన్ 28, 2006 ప్రకారం సీనియర్ సిటిజన్స్ సేవింగ్స్ పథకం, 2004 డిపాజిట్లపై చెల్లించవలసిన వడ్డీపై మూలంలోనే పన్ను కోత (టిడిఎస్) సంబంధించిన అంశాలపై ప్రత్యేకమైన వివరణలను ముందుకు తీసుకువచ్చింది.

2. భారత ప్రభుత్వ ఆర్ధిక మంత్రిత్వ శాఖ, న్యూఢిల్లీ నుండి మాచే అందుకోబడిన లేఖలో, ఏజెన్సీ బ్యాంకులు ఫారం నెం. 15 జి లేదా 15 హెచ్‌ల స్వీకృతికి నిరాకరించటం జరుగుతున్నదని, డిపాజిటర్లు పై ఫారాలను బ్యాంకులకు సమర్పించినప్పటికీ, కూడా వారికి డిపాజిట్లపై వడ్డీ చెల్లింపు మీద మూలంలోనే పన్ను కోత (టిడిఎస్) తీసివేసిన తరువాతనే చెల్లించటం జరుగుతున్నదనీ వినియోగదారుల నుండి అసంఖ్యాకంగా ఫిర్యాదులు/ఇబ్బందులను వివరించే లేఖలు ఇప్పటికీ శాఖకు అందుతూనే ఉన్నాయని సూచన చేయటం జరిగింది.

3. కాబట్టి, మేము, భారత ప్రభుత్వ కార్యాలయ ఆదేశం నెం. 2/8/2005- ఎన్ఎస్- II తేది. జూన్ 23,2006, ఇప్పటికే మీకు పంపిఉన్న ప్రతిలో నిర్దేశించిన ప్రకారం, డిపాజిటర్, ఫారం 15 హెచ్ లేదా ఫారం 15 జి లేదా ఆదాయపుపన్ను చట్టం 1961 సెక్షన్ 1197(1) మేరకు ధ్రువీకరణ పత్రం, వీటిలో ఏదైనా బ్యాంకుకు దాఖలు

పరచినప్పుడు, ఏజెన్సీ బ్యాంకులు డిపాజిటర్లకు వడ్డీ చెల్లింపు మీద మూలంలోనే పన్ను కోత (టిడిఎస్) తీసివేయరాదని పునరుద్ఘాటిస్తున్నాము.

4. ఈ ప్రకటన పత్రం లోని అంశాలను మీ బ్యాంకు యొక్క అధికృత శాఖలన్నింటికీ సమాచారం మరియు అమలు నిమిత్తం తెలియ పరచవలసింది.

5. ఈ ప్రకటన పత్రం అందినట్లు తెలియజేయండి.

మీ విశ్వాస పాత్రుడు

(బి.బి.సంగ్మా)

జనరల్ మేనేజర్